క్లుప్తంగా

పీవైఎల్ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా అనిల్



నెల్లికుదురు: పీవైఎల్ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా మండలంలోని బంజర గ్రామానికి చెందిన ఇరుగు అనిల్ ఎంపిక య్యాడు. ఈనెల 12, 13న జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్ర 8వ మహాసభల్లో అనిల్ పేరును ప్రకటించారు.

మిరపతోట ధ్వంసం

నెల్లికుదురు: గుర్తు తెలియని వ్యక్తులు మిరప తోటను ధ్వంసం చేసిన సంఘటన మండలంలోని శ్రీరామగిరి శివారు బంజరతండాలో సోమవారం చోటుచేసుకుంది. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. బంజర తండాకు చెందిన గుగులోతు రాజు తన వ్యవసాయ భూమిలో ఎకరంన్నర మిరపతోట సాగు చేసినట్లు తెలిపారు. మిరప చెట్లకు కాయలు కాసి ఉన్నాయని ఆదివారం రాత్రి గుర్తు తెలువని వ్యక్తులు సుమారు 20గుంటల్లో మిరప చెట్లను కొడవలితో కోసినట్లు పేర్కొన్నాడు. సుమారుగా రూ.2లక్షలు వాటిల్లినట్లు బాధితుడు ఫిర్యాదు చేశాడని ఎస్సై తెలిపారు.

వీరభద్రస్వామికి కోరమీసం బహూకరణ



కురవి: మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి వారికి మండలంలోని అయ్యగారిపల్లి గ్రామానికి చెందిన దూదిమెట్ల దేవేందర్–కవిత దంపతులు ఐదు గ్రాముల విలువైన బంగారు కోరమీసాలు, అమ్మవారికి వెండి ముక్కు పుడకను సోమవారం ఆలయ అధికారులకు అందజేశాడు.

దరఖాస్తు



నెల్లికుదురు: వైఎస్సార్ టీపీ మహబూబాబాద్, డోర్నకల్ ఎమ్మెల్యే సీటు కోసం సోమవారం దరఖాస్తు చేసినట్లు నాయకుడు గుగులోతు రాము తెలిపారు. వైఎస్సార్ టీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిట్ట రాంరెడ్డికి సోమవారం దరఖాస్తు అందించినట్లు రాము తెలిపారు.

రుద్రాక్ష మొక్క నాటిన ఆలయ ఈఓ

కురవి: కురవికి చెందిన వేమిశెట్టి శరత్ అనే భక్తుడు శివాలయంలో నాటేందుకు రుద్రాక్ష మొక్క, ఉసిరి మొక్కలను తీసుకొచ్చి ఆలయ ఈఓ సత్యనారాయణకు అందజేశారు. దీంతో వేదపండితుల వేద మంత్రోచ్ఛరణల నడుమ శివాలయం ఆవరణలో రెండు మొక్కలను ఆలయ ఈఓ నాటాడు.

బియ్యం అందజేత

కేసముద్రం: కేసముద్రంవిలేజ్‌కి చెందిన గడ్డం మురళీ అనే తాపీమేస్త్రీ ఇటీవల విద్యుత్‌షాక్‌తో మృతి చెందిన సంఘటన తెలిసిందే. ఈమేరకు సోమవారం కాంగ్రెస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి 50కేజీల బియ్యం, ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, సంకెపల్లి నారాయణరెడ్డి, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సర్వే ప్రకారం టికెట్ ఇవ్వాలి



మహబూబాబాద్ రూరల్: కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపికపై అన్నివిధాలుగా గ్రామస్థాయిలో నిర్వహించిన ప్రజాసర్వే ప్రకారం మాత్రమే ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వాలని వీఎస్.లక్ష్మీపురం కాంగ్రెస్ అధ్యక్షుడు మీసాల వెంకన్న అన్నారు. సోమవారం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో లింగన్న, రవి, సురేష్, ఆనంద్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు ఘనస్వాగతం



గూడూరు: ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్ చేతుల మీదుగా మానుకోట ఎమ్మెల్యే అభ్యర్థి బానోతు శంకర్ నాయక్ బీఫాం అందుకున్నాడు. సోమవారం రాత్రి హైదరాబాద్‌నుంచి వరంగల్ మీదుగా గూడూరు చేరుకోగా మర్రిమిట్ట గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్తలు టాపాసులు కాల్చి ఘన స్వాగతం పలికారు. మంగళహారతులతో స్వాగతం పలికిన మహిళలు నుదుట తిలకం దిద్ది ఆశీర్వదించారు.

దుర్గాదేవికి ఘనంగా పూజలు

బయ్యారం: బయ్యారం, ఇర్సులాపురం గ్రామాల్లో ప్రతిష్ఠించిన దుర్గామాత సోమవారం గాయత్రీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది. భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

కేసముద్రం: మండల కేంద్రంలోని ఆర్యవైశ్యభవనలో శ్రీవాసవీ మిత్రమండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత ఎదుట సామూహిక మహారుద్రాభిషేకం పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.

గార్ల: గార్లలోని ఏవీఆర్ ఫంక్షన్ హాలు ఎదుట ప్రతిష్ఠించిన దుర్గాదేవి రెండోరోజు గాయత్రీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

గూడూరు: మండల కేంద్రంలోని దుర్గా బేకరీ ఆవరణలో కొలువుదీరిన అమ్మవారు సోమవారం గాయత్రీదేవి అవతారంలో భక్తులకు దర్శనమించారు.

డోర్నకల్: డోర్నకల్‌లో బాలత్రిపురదేవి అవతారంలో అమ్మవారు కొలువుదీరారు. మండలంలోని ముత్యాలమ్మతల్లి ఆలయం, వెంకటేశ్వరాలయం, అశోక్‌భవన్, యాదవనగర్‌తోపాటు గ్రామాల్లో శరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి.

మరిపెడ: మరిపెడ రామాలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాతను గాయత్రిదేవిగా అలంకరించి భక్తులు పూజలు నిర్వహించారు.

చిన్నగూడూరు: మండలంలోని జయ్యారం గ్రామంలో దుర్గామాత బాల త్రిపుర సుందరి అవతారంతో భక్తులకు దర్శనమిచ్చింది. యూత్ కమిటీ సభ్యులు లింగయ్య, రవి, మహేష్ పాల్గొన్నారు.

చండీహోమం

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని శ్రీవేణుగోపాల స్వామివారి ఆలయంలో లయ ప్రధాన అర్చకులు లక్ష్మినారాయణ చార్యులు ఆధ్వర్యంలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు జరిగాయి.



బయ్యారం: దుర్గామాత అలంకరణలో అమ్మవారు



గార్ల: గాయత్రీదేవి అవతారంలో..




డోర్నకల్ వేంకటేశ్వరాలయంలో పూజలు..



గూడూరులో..



కేసముద్రం: సామూహిక మహారుద్రాభిషేకంలో పాల్గొన్న దంపతులు



మరిపెడ రామాలయంలో ..

ఎర్రబెల్లిని భారీ మెజార్టీతో గెలిపించాలి



మాట్లాడుతున్న సీతారాములు

తొర్రూరు రూరల్: వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు కోరారు. సోమవారం మండలంలోని చెర్లపాలెం గ్రామంలో పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. పేదళ్ల ఎంతో అభివృద్ధి చేసిన ఎర్రబెల్లి దయాకర్‌రావును గెలిపిస్తే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మంగళపెల్లి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్‌రావు, జిల్లా రైతు సమితి సభ్యుడు కిషోర్‌రెడ్డి, మండల రైతు సమితి కోఆర్డినేటర్ దేవేందర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నలమాల ప్రమోద్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం



అవుతాపురంలో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

పెద్దవంగర: తెలంగాణ అభివృద్ధి చెందాలంటే బీజేపీని గెలిపించాలని బీజేపీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో గడపగడపకు బీజేపీ కార్యక్రమాన్ని చేపట్టారు. బీజేపీ పాలనలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒరగబెట్టిందేమి లేదని విమర్శించారు. కేవలం కేసీఆర్ కుటుంబ సభ్యులు, మంత్రులు మాత్రమే బాగుపడ్డారన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్, మండల అధ్యక్షుడు సుధాకర్, నాయకులు శ్యామ్, యాకయ్య, భాస్కర్, శంకర్, ఆనంద్ పాల్గొన్నారు.

వీల్‌చైర్ అందజేత

కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలో మోరపోజు వెంకటేశ్వరాచారి అనే దివ్యాంగుడికి హోప్‌స్టెప్స్ ఫౌండేషన్, హైదరాబాద్ ఆధ్వర్యంలో ఉచితంగా వీల్‌చైర్‌ను సోమవారం అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు నాగవెల్లి శ్రీనివాస్, తంగెల్లపల్లి శ్రీరామ్, దుగ్గి రమేష్, కుర్రె శ్రీనివాస్, సట్ల మల్లయ్య, ఉమారాణి, తదితరులు పాల్గొన్నారు.

మద్యం, గుడుంబా స్వాధీనం



మరిపెడ రూరల్: జర్పులతండాలో పట్టుబడిన గుడుంబా తయారీ సామగ్రి, మద్యం సీసాలు

మహబూబాబాద్ రూరల్: ఎన్నికల నిబంధనల అమలులో భాగంగా డీఎస్పీ తీర్థాల సత్యనారాయణ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంతోపాటు మండల పరిధిలో గల బెల్టు షాపుల్లో పోలీసు అధికారులు, సిబ్బంది విస్తృత తనిఖీలు చేస్తున్నారు. ఇందులో భాగంగా పత్తిపాకలోని రెండు బెల్టు షాపుల్లో తనిఖీలు చేయగా రూ.4,700 విలువగల మద్యం పట్టుకున్నారు. రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలోని శనిగపురం గ్రామంలో ఒక బెల్టు షాపులో రూ.4,900 మద్యం పట్టుకున్నారు. ఈ తనిఖీల్లో టౌన్ సీఐ సతీష్, ఎస్సై విజయరాంకుమార్, రూరల్ రెండవ ఎస్సై కుమారస్వామి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మరిపెడ రూరల్: చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐ లావుడ్యరాజు హెచ్చరించారు. మండలంలోని బీచ్‌రాజ్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని జర్పులతండాలోని గుడుంబా స్థావరాలపై పోలీసులు, తొర్రూర్ ఎక్సైజ్ పోలీసులు సోమవారం సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈదాడుల్లో 1800లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి, 60లీటర్ల నాటుసారా, 300 కేజీల నల్లబెల్లం, 30కేజీల పటికను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. దాడుల్లో ఎస్సై దూలం పవన్, తొర్రూర్ ఎక్సైజ్ పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

గూడూరు: మండలంలోని చక్యతండా, శివారు పిండ్లిగుండ్లతండాలో సోమవారం ఎస్సై రాణాప్రతాప్ ఆధ్వర్యంలో సిబ్బంది గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈసందర్భంగా తండాలోని ప్రతీ ఇంటిని సోదా చేశారు. 500కేజీల బెల్లం, 50 కేజీల పటిక, 70లీటర్ల గుడుంబా, 1500 లీటర్ల బెల్లం పానకం పట్టుకొని, పానకాన్ని అక్కడే ధ్వంసం చేశారు. పలువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.



మానుకోటలో పట్టుకున్న మద్యం చూపుతున్న డీఎస్పీ

కురవి: గుడుంబా స్థావరాలపై దాడులు చేసినట్లు సీరోలు ఎస్సై రమాదేవి సోమవారం తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం.. సీరోలు పోలీస్‌స్టేషన్ పరిధిలోని సీరోలు మండలం ఉప్పరిగూడెం శివారు గోపతండా జీపీలో 50 లీటర్ల గుడుంబా, ఏడు వందల లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమాదేవి తెలిపారు. అలాగే బెల్టుషాపులపై దాడులు నిర్వహించామని, పలువురిని అదుపులోకి తీసుకుని బైండోవర్ చేసినట్లు వివరించారు.

విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యం



గెలుపొందిన జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న శక్రునాయక్

మరిపెడ: గురుకులాల్లో జరుగుతున్న ఆటల పోటీలను చూస్తుంటే దసరా ముందుగానే వచ్చినట్లు అనిపిస్తుందని సాంఘిక సంక్షేమ గురుకులాల జేస్ అకాడమిక్ శక్రునాయక్ అన్నారు. గురుకులంలో జరుగుతున్న 9వ జోన్ క్రీడల ముగింపు రోజు హాజరై మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకులాల్లో విద్యతోపాటు ఆటలకు సమ ప్రాధాన్యతనిచ్చి విద్యార్థులను అన్ని రాంగాల్లో నిష్ణాతులను చేయడానికి సొసైటీ అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విజయవంతంగా నిర్వహించిన ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌ను ఆయన అభినందించారు.

మట్టి దోపిడీ

- ప్రభుత్వ ఖాళీ స్థలాలే టార్గెట్
- పట్టించుకోని సంబంధిత అధికారులు

మరిపెడ రూరల్: మరిపెడ మండలంలో మట్టి మాఫియా పెట్రేగిపోతుంది. యథేచ్ఛగా ప్రభుత్వ స్థలాల్లో కొందరు అక్రమంగా మట్టిని తరలించి లక్షలాది రూపాయలను సొమ్ము చేసుకుంటున్నారు. అధికార పార్టీ నేతలను అడ్డుపెట్టుకొని కొందరు మట్టి దోపిడీకి పాల్పడుతున్నారనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. మండలంలోని సోమ్లతండా గ్రామ పంచాయతీ పరిధిలోని ఎనమలబోడు, గిరిపురం గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వం స్థలం, ఎస్సారెస్పీ కాల్వ కట్టలను టార్గెట్ చేస్తూ జేసీబీలు, ట్రాక్టర్ల ద్వారా వందల ట్రక్కులు తరలిస్తున్నట్లు తెలుస్తుంది. బహిరంగంగానే మట్టి దోపిడీ జరుతున్న మైనింగ్, రెవెన్యూ అధికారులు మౌనంగా ఉండడం పలు అనుమానాలకు తావిస్తుంది. పట్టపగలే వారి సొంత పొక్లయిన్, ట్రాక్టర్ల ద్వారా మట్టిని తవ్వి అమ్మకాలు జరుపుతున్నారు. ప్రభుత్వ స్థలాల్లో మట్టిని తవ్వుతూ అక్రమంగా తరలిస్తున్నా అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ప్రభుత్వ స్థలాల్లో అక్రమంగా మట్టిని తరలిస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు. ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురికావడంతోపాటు అందులోని మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని, వాటిని రక్షించేల బోర్డులు ఏర్పాటు చేయాలంటూ పలు పత్రికల్లో తరచు కథనాలు వస్తున్నా, పలు గ్రామాల నుంచి ఫిర్యాదులు వస్తున్న అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారన్న దానిపై పలు సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైన సంబంధిత మైనింగ్, రెవెన్యూ శాఖల అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలాల్లో జరుగుతున్న అక్రమ మట్టి రవాణాన్ని నియంత్రించాలని స్థానిక మండల ప్రజలు కోరుతున్నారు.



సోమ్లతండా ఎనమలబోడు నుంచి జేసీబీ ద్వారా అక్రమంగా మట్టి తరలింపు

కాంగ్రెస్‌తోనే అన్నివర్గాలకు న్యాయం

తొర్రూరు రూరల్: రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్నివర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ అనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. సోమవారం గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని వెలికట్ట, నాంచారీమడూరు గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. ఝాన్సీరెడ్డికి ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, అన్నివర్గాల ప్రజలు బతుకమ్మలు, కోలాటాలు, ఆటపాటలతో నృత్యాలు చేస్తూ స్వాగతం పలికారు. అనంతరం వెలికట్ట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో నాయకులు నిరంజన్‌రెడ్డి, హమ్యా నాయక్, సంచు సంతోష్, మేకల కుమార్, ఉషా, ప్రశాంతి పాల్గొన్నారు.

'కేసీఆర్ హామీలు నీటిమూటలే'

గార్ల: రాష్ట్రంలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు భూక్యా ప్రవంతి అన్నారు. సోమవారం మండలంలోని మర్రిగూడెం పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పథకాలపై ఆమె విస్తృత ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు నీటిమూటలుగానే మిగిలిపోయాయని ఎద్దేవా చేశారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు.



తొర్రూరు రూరల్: మాట్లాడుతున్న ఝాన్సీరెడ్డి



గార్ల: ప్రచారం నిర్వహిస్తున్న ప్రవంతి

కష్టపడ్డవారికే ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలి

కాంగ్రెస్ పార్టీలో 5 ఏళ్ల నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేసిన వారికే ఇల్లందు ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగమణి అన్నారు. సోమవారం గార్లలో ఆమె మాట్లాడారు. 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి కోరం కనకయ్య గెలుపొంది బీఆర్ఎస్‌లో చేరారని, 2019 ఎన్నికల్లో బానోత్ హరిప్రియ కాంగ్రెస్ నుంచి గెలుపొంది బీఆర్ఎస్‌లో చేరారని పేర్కొన్నారు. మళ్లీ ఇల్లందు ఎమ్మెల్యే టికెట్ కోసం కోరం కనకయ్య కాంగ్రెస్ పార్టీలో చేరి తనకు టికెట్ ఇవ్వాలని కోరుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇలాంటి పార్టీ ఫిరాయింపుదారులకు టికెట్ ఇవ్వకుండా, పార్టీ కోసం కష్టపడ్డ వారిని గుర్తించి టికెట్ కేటాయించాలని సూచించారు. తాను సైతం ఇల్లందు ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నానని, తనకు ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని ఆమె అదిష్టానానికి విజ్ఞప్తి చేశారు.



బయ్యారం: ప్రచారం చేస్తున్న కోరం సురేందర్

బీఆర్ఎస్‌ను ప్రజలు నమ్మరు

బయ్యారం: ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ ఇస్తున్న హామీలను ప్రజలు నమ్మరని ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ అన్నారు. గడపగడపకు కాంగ్రెస్‌లో భాగంగా సోమవారం మండలంలోని కంబాలపల్లిలో ఆయన పర్యటించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సోమేష్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, నాయకులు భద్రయ్య, రమేష్, వెంకటేశ్వరరావు, అశోక్, సురేష్, మోహన్‌రావు పాల్గొన్నారు.

రేపు మెగా జాబ్‌మేళా

మరిపెడ: మండల కేంద్రంలో రేపు (బుధవారం) మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు పీఆర్ అగ్రి ఇన్‌పుట్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ మేనేజర్ సైదులు తెలిపారు. స్థానిక కూరగాయల మార్కెట్ ఆవరణలో బుధవారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు మరిపెడ, చిన్నగూడూరు, నర్సింహులపేట మండలాలకు చెందిన పురుషులకు మాత్రమే అని తెలిపారు. పదో తరగతి, డిగ్రీపాస్, ఫెయిల్ అయిన నిరుద్యోగులు వయసు 20 నుంచి 30 మధ్య ఉండాలన్నారు. వేతనము రూ. 15వేల నుంచి రూ. 30వేల వరకు ఉంటుందన్నారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే వారు ఆధార్‌కార్డు జిరాక్స్, రెండు పాస్‌ఫొటోలు, స్టడీ జిరాక్స్ కాపీలు తీసుకు రాగలరు. పూర్తి వివరాలకు సెల్ నంబర్ 90002 78878ను సంప్రదించాలని కోరారు.

ప్రచార రథం ప్రారంభం

గంగారం: మండలంలోని కోమట్లగూడెం గ్రామంలో ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆదేశాల మేరకు రామాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రచార రథాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొమురయ్య, ఎంపీపీ సువర్ణపాక సరోజన, జెడ్పీటీసీ ఈసం రమ, వైస్ ఎంపీపీ వీరభద్ర, గంగారం మండల మహిళ అధ్యక్షురాలు ఈసం నర్సక్క, ఎస్టీసెల్ అధ్యక్షుడు భూక్య బాలు, కిసాన్ సెల్ అధ్యక్షుడు సారయ్య పాల్గొన్నారు.

ముద్దపప్పు బతుకమ్మ సంబురాలు



మానుకోట వాసవీ దేవాలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



డోర్నకల్: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో..

మహబూబాబాద్ రూరల్: బతుకమ్మ వేడుకల్లో భాగంగా మూడోరోజైన సోమవారం ముద్దపప్పు బతుకమ్మ సంబురాలను మహిళలు మండలంలో జరుపుకున్నారు.

మహబూబాబాద్ అర్బన్: మానుకోట జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో బతుకమ్మ సంబరాలను సోమవారం నలంద విద్యా సంస్థల డైరెక్టర్ డోలి సత్యనారాయణ, విద్యార్థులు, రంగు రంగుపూలను, తీరొక్కపూలను అలంకరించి తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలతో బతుకమ్మ ఆటపాటలు పాడి అలరించారు. కార్యక్రమంలో డిగ్రీ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాళ్లు వై. కృష్ణప్రసాద్, గట్ల శ్రీపాల్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శంకర్, కృష్ణారావు, అధ్యాపకులు రమేష్, కృష్ణ, ఉప్పలయ్య, రవిశంకర్ పాల్గొన్నారు.



మహబూబాబాద్ అర్బన్: మాట్లాడుతున్న డోలి సత్యనారాయణ

డోర్నకల్: స్థానిక ఐసీడీఎస్ డోర్నకల్ ప్రాజెక్ట్ కార్యాలయంలో సోమవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీడీపీఓ ఎల్లమ్మ, సూపర్‌వైజర్లు నీరజారాణి, సంపూర్ణ, వెంకటరమణ, రమణ, శారద, గోపమ్మ, వహీదా, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ శ్రేణుల హర్షం

చిన్నగూడూరు: డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌కు బీఫాం దక్కడంతో బీఆర్ఎస్ శ్రేణులు సోమవారం సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాంసింగ్, ధారాసింగ్, ఉప్పలయ్య, కొమిరెల్లి, మల్లేష్, వైస్ ఎంపీపీ వీరన్న పాల్గొన్నారు.

మేనిఫెస్టోలో చేర్చని పార్టీలకు బుద్ధి చెప్పాలి



గార్ల: కార్మికుల సంక్షేమం గురించి మేనిఫెస్టోలో చేర్చని పార్టీలను రానున్న ఎన్నికల్లో కార్మికులు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని సీఐటీయూ రాష్ట్ర నాయకురాలు మాధవి పిలుపునిచ్చారు. సోమవారం గార్లలో జరిగిన సంఘం మండల కమిటీ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామ పంచాయతీ కార్మికులు చాలీచాలని వేతనాలతో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నప్పటికీ పనికి తగిన వేతనాలు చెల్లించడం లేదన్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి కార్మికులకు కనీస వేతన చట్టం ప్రకారం వేతనాలు చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాసరావు, వివిధ రంగాల కార్మికులు జడ శ్రీను, రవీందర్, బిక్షం, అశోక్, వీరన్న, శ్రీనివాస్, రమ, నాగమణి, ఉమ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.